


ఈకాలం
THE HONEST TELUGU DAILY




## కాంగ్రెస్ అంతర్గత యుద్ధంలో..

# "కంది"పై "బోరంచు" విజయం!



### ఉత్కంఠగా మావల పంచాయతీ ఎన్నిక..

### కాంగ్రెస్ నుంచి బరిలోకి చంద్రశేఖర్, రాజేశ్వర్

### అంతిమవిజయం బోరంచు బలపరిచిన చంద్రశేఖర్ దే..








భారీ మెజారిటీతో గెలిచిన తర్వాత చంద్రశేఖర్ ను ఆ లింగణం చేసుకుంటున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి







మావల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక అత్యంత ఉత్కంఠ భరితంగా సాగింది. బోరంచు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి చంద్రశేఖర్ ను బలపరిచిన తర్వాత పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాసరెడ్డి మరో అభ్యర్థి రాజేశ్వర్ ను బలపరచడం పార్టీ వర్గాల్లో చర్చకు దారి తీసింది. ఆ తర్వాత ఇరువర్గాలు ఏమాత్రం తగ్గకుండా పోటాపోటీగా ప్రచారం నిర్వహించాయి. కానీ, అంతిమంగా కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి బలపరిచిన చంద్రశేఖర్ తో పాటు ఉపసర్పంచ్ అభ్యర్థి కూడా భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ వ్యవహారం ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి వెళ్లింది. బిజెపి బలపరిచిన సతీష్ పై చంద్రశేఖర్ 136 ఓట్లతో గెలుపొందారు. ఇదిలా ఉంటే, కంది శ్రీనివాస్ రెడ్డి బలపరిచిన రాజేశ్వర్ కు కేవలం 67 ఓట్లు మాత్రమే రావడం గమనార్హం.

- Devender N, Eekalam News




ఈకాలం
THE HONEST TELUGU DAILY




ARUN SIR'S
BETTER
EDUCATION

## ఇక్కడ ట్యూషన్స్ కు..
# ఓలెక్కుంది!

### టాప్ ప్రియారిటి లో మ్యాథ్స్ టీచింగ్
### మిగతా సబ్జెక్టులకూ ఎక్స్పీరియన్స్డ్ స్టాఫ్
### ఉన్నత చదువుల్లో ఎందరో ఆణిముత్యాలు





అరుణ్ సర్స్ అకాడమీ.. ఇది ట్యూషన్స్ హబ్! ఇక్కడ ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు టాప్ ప్రయారిటీలో మ్యాథ్స్ తో పాటు మిగతా సబ్జెక్టులను అనుభవజ్ఞులైన శిక్షకులచేత బోధింప చేస్తారు. 20 సంవత్సరాల బోధన నైపుణ్యం, వివిధ విద్యా సంస్థల్లో పనిచేసిన అనుభవంతో అరుణ్ సర్ అడుగులేస్తున్నారు. అరుణ్ సర్స్ అకాడమీ పేరిట పది సంవత్సరాల క్రితం ప్రారంభమైన ట్యూషన్స్ హబ్ విద్యానగర్ లో కొనసాగుతోంది. ఇక్కడ చదువుకున్న విద్యార్థుల్లో చాలామంది ఐఐటీయన్స్ గా, డాక్టర్లుగా, సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా, విదేశాల్లో ఉన్నత స్థానంలో సెటిల్ అయ్యారు. ఇలా ఉన్నత స్థానంలో ఉన్న పూర్వ విద్యార్థులు, వారి పేరెంట్స్ ఈ అకాడమీ గురించి ఉన్నతంగా చెబుతుంటారు.

- Devender N, Eekalam News











అరుణ్ సర్స్ అకాడమీ నుంచి ఉన్నత చదువులు చదువుతున్న ఆణిముత్యాలు






# ఈకాలం
THE HONEST TELUGU DAILY






# హాట్సాఫ్..

## రాజర్షి సార్



## అర్బన్ స్కూళ్లను డిస్టర్బ్ చేయకుండానే ఎలక్షన్ విధులు!


## తక్కువ స్కూల్ బస్సులతో టాక్ట్ గా సిబ్బంది చేరవేత

## రవాణా శాఖాధికారులతో సమన్వయం

## పక్కజిల్లాల్లో స్కూళ్లకు సెలవిచ్చిన వైనం

ఈకాలం న్యూస్ ఆదిలాబాద్ : జరుగుతున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అర్బన్ స్కూళ్లకు ఆటంకం కలగకుండా చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. ముందస్తుగా రవాణా శాఖ అధికారులతో సమీక్ష జరిపి పోలింగ్ బూత్ లకు సిబ్బంది చేరవేతకు ఉపయోగించాల్సిన స్కూల్ బస్సుల సంఖ్యను తగ్గించారు.కలెక్టర్ ఆలోచన మేరకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు టాక్ట్ గా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్ అర్బన్ పాఠశాలలకు సెలవు ఇవ్వకుండా, ఎలాంటి డిస్టర్బెన్స్ లేకుండా గ్రామీణ ప్రాంతాల్లోని పంచాయతీ ఎన్నికల మొదటి విడతను ముగించారు. ఇదిలా ఉంటే పక్క జిల్లాల్లో అర్బన్ పాఠశాలలకు సెలవు ప్రకటించి ఎలక్షన్ విధులకు ఆయా స్కూళ్ల బస్సులను వినియోగించడంపై సర్వత్ర చర్చ జరుగుతుంది. - Devender N, Eekalam News



G.P Elections- Most urgent

GOVERNMENT OF TELANGANA
PANCHAYAT RAJ DEPARTMENT

From:
Smt Abhilasha Abhinav, I.A.S.,
Collector & District Election Authority,
Nirmal

To
The District Educational Officer,Nirmal
The District Transport Officer,Nirmal

Lr.No.05/K1.Pts/2025, Dated:09.12.2025

Sir,

Sub:- TSEC – Election - Ordinary Election to Gram Panchayats, 2025- Utilization of School Busses for the Transportation of Polling parties during the election- Declare the Local Holiday Schools located in the Nirmal Urban and Rural Schools –Request -Reg.

Ref:- 1. TGSEC, Hyderabad Notification No.1085/TGSEC-PR/2025, Dt:25.11.2025.
2. DTO,Nirmal Lr No 12/A1/25 Dt:01.12.2025

***

The attention of the District Educational Officer, Nirmal, is invited to the subject and references cited. He is informed that a large number of vehicles are required for transportation of Polling Parties to the Polling Stations during the 2nd Ordinary Elections to the Gram Panchayats, 2025. In this regard, an assessment has been conducted and it is ascertained that the services of School Buses of various schools located in Nirmal Town and across the district are essential to meet the requirement.

మొదటి విడత పంచాయతీ ఎలక్షన్ పోలింగ్ రోజు నిర్మల్ అర్బన్ పాఠశాలకు సెలవు ప్రకటన

